

మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని త్వరగా అన్‌లోడ్ చేసుకోవాలి : డీఎస్వో

రాజంపేట,మే 10:కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు వచ్చిన ధాన్యాన్ని వెంటనే లారీల నుంచి అన్‌లోడ్ చేసుకోవాలని జిల్లా పౌర సరఫరాల అధికారి మల్లికార్జున్‌బాబు అన్నారు. శుక్రవారం రాజంపేటలోని పలు రైస్‌మిల్లులను, ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. పలు రైస్‌మిల్లులలో లారీలు వేచి ఉండడాన్ని గమనించి త్వరగా అన్‌లోడ్ చేసుకొని కేంద్రాలకు తిప్పి పంపాలన్నారు. అక్కడ ధాన్యం తూకం వేసి తరలించడానికి లారీల కోసం వేచి చూస్తున్నారని మిల్లర్లను ఆదేశించగా గత రెండు రోజులుగా వర్షాలు కురిసినందువల్ల అన్‌లోడింగ్ మందగించిందన్నారు.

పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి



వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్ జితేష్ వి.పాటిల్, అధికారులు

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్

కామారెడ్డి టౌన్, మే 10: పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సూచించారు. ఈనెల 13న జరగనున్న పోలింగ్ కోసం చేపట్టాల్సిన ఏర్పాట్లు, పోస్టల్ బ్యాలెట్, ఓటరు సమాచార స్లిప్పుల పంపిణీ, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాల వద్ద తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ఈవీఎం యంత్రాల తరలింపు, కౌంటింగ్ ఏర్పాట్లు తదితర అం శాలపై శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్‌లకు పలు సూచనలు చేశారు. పార్లమెంటు నియోజకవర్గాల వారీగా పోస్టల్ బ్యాలెట్‌లను వేరు చేస్తూ, సంబంధిత సెగ్మెంట్లకు పంపించాలన్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల ద్వారా పోలింగ్ సామగ్రి పంపిణీ చేసేందుకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా చూడాలన్నారు. అనంతరం అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. శనివారం హైదరా బాద్‌లోని సంత్ సేవాలాల్ భవన్‌లో వివిధ పార్లమెం ట్‌లకు సంబంధించి పోలైన పోస్టల్ బ్యాలెట్‌లను మార్పిడి చేయాలని అధికారులకు సూచించారు. మే 13న ఉదయం మాక్‌పోల్ నిర్వహించిన అనంతరం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభించాలని, ప్రతీ 2 గంటలకు పోలింగ్ శాతం వివరాల నివేదిక సమర్పించాలని అన్నా రు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాలు, పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల వెబ్ క్యాస్టింగ్, సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల పోలింగ్ ముగిసే సమయానికి 48 గంటల ముందు సైలెన్స్ పీరియడ్ ప్రారంభ మవుతుందని, సైలెన్స్ పీరియడ్‌లో పాటించాల్సిన నిబంధనలపై రాజకీయ పార్టీల ప్రతినిధులకు, అభ్యర్థులకు సమాచారం అందించాలని, ఇతర ప్రాంతాల నుంచి ప్రచారానికి వచ్చిన స్థానికేతరులు వెళ్లేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్డీవో రంగనాథరావు, కలెక్టరేట్ ఏవో మసూర్ అహ్మద్, ఆర్‌టీవో శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




బాన్సువాడలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజాసింగ్, పక్కన బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్

- హిందువుల భవిష్యత్తు బాగుండాలంటే బీజేపీని గెలిపించాలి
- హిందూ సైనికులంతా సోషల్ మీడియా వారియర్లుగా మారాలి
- మోదీ హయాంలో భారతదేశం సురక్షితం
- ముస్లిం మహిళలకు కూడా న్యాయం జరిగింది
- గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే

ముస్లింల రాజ్యం

బాన్సువాడ టౌన్ / బాన్సువాడ, మే 10 : కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశంలో ముస్లింల రాజ్యం వస్తుందని గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ విమర్శించారు. శుక్రవారం ఆయన బాన్సువాడ పట్టణంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌కు మద్దతుగా నిర్వహించిన రోడ్‌షోలో పాల్గొన్నారు. మొదటిసారి బాన్సువాడకు విచ్చేసిన ఆయనకు బీజేపీ నాయకులు, కార్యకర్తలు హెలిప్యాడ్ వద్ద ఘనస్వాగతం పలికారు. అక్కడి నుంచి తాడ్కోల్ చౌరస్తా చేరుకొని రోడ్‌షోలో పాల్గొన్నారు. ఈ రోడ్‌షో ప్రధాన రహదారి మీదుగా సాగగా ప్రజలు రాజాసింగ్‌ను చూసేందుకు భారీగా తరలివచ్చారు. దారి పొడవునా నాయకులు, కార్యకర్తలు డీజే పాటలపై స్టెప్పులు, జై శ్రీరాం నినదాలతో పట్టణమంతా హోరెత్తించారు. స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద ఎమ్మెల్యే రాజాసింగ్ ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ నేతృత్వంలో భారతదేశం నేడు ప్రపంచ దేశాలతో పోటీ పడుతోందన్నారు. భారతదేశంలో హిందువుల భవిష్యత్తు బాగుండాలంటే బీజేపీనే గెలిపించాలని కోరారు. అందుకు హిందూ సైనికులంతా సోషల్ మీడియా వారియర్లుగా మారాలని, ప్రతీ గంటకు అయోధ్యలో రామమందిర నిర్మాణం చేపట్టిన మోదీనే గెలిపించాలని పోస్ట్‌లు చేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని మోదీ హయాంలో దేశం సురక్షితంగా ఉందని, అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉన్నారన్నారు. బీజేపీ ప్రభుత్వం ముస్లిం మహిళలకు మేలు చేసిందని, త్రిపుల్ తల్లాక్‌తో ఎంతో మంది ముస్లిం మహిళలకు న్యాయం చేకూరిందన్నారు. 50లక్షలకు పైగా ముస్లిం మహిళలు మోదీకి ఉత్తరాలు రాసి మా ఇంటి పెద్దన్నలా నిలబడ్డావన్నారన్నారు. ఒకవేళ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే నూతనంగా నిర్మించిన రామమందిరం మూసి వేస్తామంటున్నారని, ప్రజలు ఆలోచించి ఓటు వేయాలన్నారు. అంతేకాకుండా గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దేశంలో ఉగ్రదాడులు జరిగేవని, వాటిని అరికట్టకుండా పాకిస్థాన్ లాంటి దేశాలకు ఉత్తరాలు రాసేవారన్నారు. ఇటీవల కాంగ్రెస్ నేత మనిశంకర్ అయ్యర్ ఓ టీవీ ఛానల్ ఇంటర్వ్యూలో పాకిస్థాన్‌తో పెట్టుకోవద్దని, వాళ్ల దగ్గర బాంబులున్నాయడం సిగ్గు చేటన్నారు. ఇది కాంగ్రెస్ కాలం కాదని, మోదీ కాలమని, ఇక్కడ దెబ్బకు దెబ్బ తీస్తామని, అందుకు సర్జికల్ స్ట్రైక్ నిదర్శనమన్నారు. పాకిస్థాన్ వాళ్ల దగ్గర బాంబులుంటే మన దగ్గర పరమాణు బాంబులున్నాయని, ప్రజలు సురక్షితంగా ఉండాలంటే కేవలం మోదీ వల్లే సాధ్యమవుతుందన్నారు. ఏళ్ల తరబడి పాలన చేసిన కాంగ్రెస్ హయాంలో అవినీతికి అడ్రస్‌లా మారిందని, ఎన్నో స్కాంలు జరిగాయన్నారు. కానీ మోదీ నాయకత్వంలో బీజేపీ పాలనలో ప్రజలకు అవినీతి రహిత పాలన అందించిందన్నారు. డబ్బులను ఆశచూపి ఓటును కొనేందుకు దొంగ నాయకులు వస్తారని, ఓటర్లు మాత్రం వారి డబ్బులు తీసుకొని బీజేపీకి ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్‌ను ఇక్కడి ప్రజలు కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపిస్తే కేంద్ర మంత్రి అయ్యే అవకాశాలున్నాయన్నారు. హిందువుల పిల్లల భవిష్యత్తు బాగుపడాలంటే, సుక్షితంగా ఉండాలంటే బీజేపీనే గెలిపించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి, జిల్లా అధ్యక్షురాలు అరుణతార, ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, పార్లమెంట్ ప్రభారి పెద్దోళ్ల గంగారెడ్డి, బాన్సువాడ బీజేపీ ఇన్‌చార్జి యెండెల లక్ష్మీనారాయణ, జుక్కల్ మాజీ ఎమ్మెల్యే గంగారాం, గార్గే శ్రీనివాస్, అసెంబ్లీ కన్వీనర్ గుడుగుట్ల శ్రీనివాస్, పైడిమల్ లక్ష్మీనారాయణ, కోనాల గంగారెడ్డి, నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.



తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం : జిల్లా అదనపు కలెక్టర్

కామారెడ్డి టౌన్, మే 10: అకాల వర్షాలకు తడిచిన ధాన్యంను కొనుగోలు చేస్తామని అదనపు కలెక్టర్ చంద్రమోహన్ తెలిపారు. శుక్రవారం కామారెడ్డిలోని గంజ్ మార్కెట్ యార్డులో ఉన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. గురువారం అకాల వర్షానికి తడిసిపోయిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని, టార్పాలిన్‌లు అందించడం లేదని రైతులు రాస్తారోకో చేపట్టడంతో ఆయన రైతులతో మాట్లాడారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, రైతులు పండించిన చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని తెలిపారు. మార్కెట్ యార్డులో టార్పాలిన్‌లు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అకాల వర్షాలు ఉన్నందున అధికారులు రైతుల నుంచి ధాన్యం కొనుగోలు ఎప్పటికప్పుడు చేపట్టాలని తెలిపారు. అదేవిధంగా క్యాసంపల్లిలోని ఓం శ్రీ వేంకటేశ్వర రైస్‌మిల్లును పరిశీలించారు. రైస్‌మిల్లు యజమానికి రోజువారి లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సరఫరాల మేనేజర్ నిత్యానందం తదితరులు పాల్గొన్నారు.



నేటితో ఎన్నికల..

ప్రచారానికి తెర

- సాయంత్రం 5 గంటలతో ముగియనున్న పార్టీల ప్రచారాలు
- మూగబోనున్న పార్టీల మైక్‌లు, సౌండ్ సిస్టమ్స్
- ఇప్పటికే పార్లమెంటు నియోజకవర్గాన్ని చుట్టేసిన అభ్యర్థులు
- పోటాపోటీగా రోడ్‌షోలు, సభలు
- అభ్యర్థుల్లో టెన్షన్ టెన్షన్
- గెలుపుపై అన్ని పార్టీల ధీమా

కామారెడ్డి (ఆంధ్రజ్యోతి), మే 10:

ఎన్నికల ప్రచారం తుది అంకానికి చేరుకుంది. పోలింగ్ సమయం 48 గంటల ముందే ప్రచారానికి తెరపడనున్న నేపథ్యంలో శనివారం సాయంత్రం 5 గంటలకు ప్రచారానికి బ్రేక్ పడనుంది. రాజకీయ పార్టీల ప్రచార మైక్‌లు, సౌండ్ సిస్టమ్‌లు మూగబోనున్నాయి. దీంతో ఉన్న సమయాన్ని సద్వినియోగం చేసుకోవడానికి జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో ఆయా రాజకీయ పార్టీల నుంచి ఎన్నికల బరిలో ఉన్న అభ్యర్థులు ఇప్పటికే నియోజకవర్గంలోని పట్టణాలు, మండలాలు, గ్రామాలను చుట్టేశారు. పోటాపోటీగా రోడ్‌షోలు, బహిరంగ సభలు నిర్వహిస్తూ వచ్చారు. ఓటర్లు తమ వైపు అంటే తమ వైపు ఉన్నారని ఈ ఎన్నికల్లో తమదే గెలుపు అంటూ ఆయా పార్టీల అభ్యర్థులు, నేతలు, కార్యకర్తలు ధీమాతో ఉన్నారు.

మిగిలింది ఒక రోజే

పార్లమెంట్ ఎన్నికల ప్రచారానికి ఒక్క రోజే మిగిలింది. శనివారంతో ప్రచారం ముగియనుండడంతో అభ్యర్థుల్లో టెన్షన్ మొదలైంది. ఇన్ని రోజులు ప్రచారం నిర్వహించింది ఒక ఎత్తు అయితే చివరి రోజు ప్రచారం నిర్వహించడం మరో ఎత్తుగా భావిస్తున్నారు. ఏఏ ప్రాంతంలో ప్రతికూల పరిస్థితులు ఉన్నాయో అభ్యర్థులు నాయకులు చర్చలు మొదలుపెట్టారు. ప్రతికూల పరిస్థితులు ఉన్న చోట ఆ ప్రాంతంలోని ఓటర్లను చివరగా మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఎలాగైన విజయం సాధించాలనే లక్ష్యంతో నాయకులు తీవ్ర కసరత్తు చేస్తున్నారు. ఓటర్లను బుజ్జగించి అయినా మరో రకంగా అయినా మచ్చిక చేసుకోవాలని ప్రయత్నిస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో త్రిముఖ పోటీ నెలకొంది. బీజేపీ నుంచి పార్లమెంట్ సభ్యుడిగా బీబీ పాటిల్ బరిలో ఉండగా మరో సారి ఎలాగైనా విజయం సాధించాలని ఆయన తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. నియోజకవర్గం నుంచి అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే యత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే బీబీ పాటిల్ తరఫున ప్రధాని మోదీ, ఎమ్మెల్యేలు రాజాసింగ్, వెంకట రమణరెడ్డిలు ప్రచారం చేశారు. దేశంలో నరేంద్రమోదీ మరోసారి ప్రధాని అయితేనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని బీజేపీ నాయకులు చెబుతున్నారు. దేశాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్న ఘనత నరేంద్రమోదీకే దక్కిందన్నారు. ప్రపంచంలోనే భారతదేశానికి మంచి గుర్తింపు తీసుకరావడానికి ప్రధానిమోదీ రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని అందుకోసం ప్రజలు బీజేపీని ఆదరించి గెలిపించాలని వారు కోరుతున్నారు. బీఆర్ఎస్ పార్టీ తరఫున గాలి అనిల్‌కుమార్ గెలిస్తేనే నియోజకవర్గానికి అన్ని విధాలుగా ప్రయోజనాలు చేకూరుతాయని నాయకులు తెలుపుతున్నారు. కాంగ్రెస్, బీజేపీలతో అభివృద్ధి, సంక్షేమం సాధ్యం కాదు కేవలం బీఆర్ఎస్‌తోనే సాధ్యమని పార్టీ అభ్యర్థులను గెలిపించాలని మాజీ సీఎం కేసీఆర్ ప్రచారం చేపడుతూ వచ్చారు. బీఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో అభివృద్ధి సంక్షేమం చూసి పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సురేష్‌షెట్కార్ తనదైన శైలిలో ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి పేద ప్రజలకు అన్ని రకాల అభివృద్ధి ఫలాలను అందిస్తుందని ఈ ఎన్నికల్లో కేంద్రంలో అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని రాష్ట్రాలకు మంచి అభివృద్ధి ఫలాలు దక్కుతాయని పేర్కొంటున్నారు. పేదల జీవితాలు బాగు పడాలంటే కాంగ్రెస్‌ను ఆదరించాలని ఆయన కోరుతున్నారు. తనను ఎంపీగా గెలిపిస్తే నియోజకవర్గంలోని నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగం లేకుండా చేస్తానని వాగ్దానం చేస్తున్నారు. జహీరాబాద్ నియోజక వర్గంలోని జుక్కల్, ఎల్లారెడ్డి, జహీరాబాద్, అందోల్, నారాయణఖేడ్ నియోజకవర్గాల్లో రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని ఈ రోడ్లను పట్టించుకునే నాథుడే కరువయ్యాడని తనకు ఒకసారి అవకాశం ఇస్తే రోడ్లను బాగు చేస్తానని భరోసానిస్తున్నారు. జుక్కల్, పిట్లం, బిచ్కుంద, జహీరాబాద్, నారాయణఖేడ్, బాన్సువాడ ప్రాంతాల్లో ఉన్న ప్రధాన సామాజికవర్గం అయిన లింగాయత్‌ల ఓట్లను ఆకట్టుకునే యత్నాలు ముమ్మరం చేశారు.

గెలుపుపై అన్ని పార్టీల ధీమా

గెలుపే లక్ష్యంగా అధికార కాంగ్రెస్ ప్రధాన ప్రతిపక్షాలైన బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులు పావులు కదుపుతున్నారు. తమ పార్టీలు విడుదల చేసిన మేనిఫేస్టోల అంశాలను ఓటర్లకు వివరిస్తూ తమ ప్రచారాన్ని ఉధృతం చేస్తున్నారు. కొంత మంది అభ్యర్థులు ప్రచారం ముగిసిన వెంటనే వివిధ వర్గాల ఓటర్లపై కన్నేసిన వారు రహస్య మంతనాలు చేస్తూ ప్రలోభాలకు దిగుతున్నారు. మరోవైపు జహీరాబాద్ పార్లమెంటు నియోజక వర్గంలో ప్రధాన పార్టీల మధ్య హోరాహోరీ నెలకొనడంతో రానున్న రోజులు చాలా కీలకంగా మారాయి. దీంతో ప్రతీ నిమిషాన్ని సద్వినియోగం చేసుకుంటూ నేతలు క్షేత్ర స్థాయిలో ముందుకు సాగుతున్నారు. తమ పార్టీలకే ఓటర్ల మద్దతు ఉందని, తమ పార్టీనే గెలిపిస్తారని ప్రధాన పార్టీ అభ్యర్థులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఏ పార్టీ విజయం సాధిస్తుందో, ఓటర్ల నాడి ఎటువైపు ఉందో తెలియని అయోమయ పరిస్థితి నెలకొంది. కొంత మంది ద్వితీయ శ్రేణి నాయకులతో పాటు కార్యకర్తలు తమ పార్టీ గెలుస్తుందంటే తమ పార్టీయే గెలుస్తుందని పందెం కాస్తున్నారు.

పోలింగ్ బూత్‌ల పరిశీలన

డిచ్‌పల్లి, మే 10: మండలంలోని ధర్మారం(బి) లో పోలింగ్ కేంద్రాలను జిల్లా అడిషనల్ కలెక్టర్ కిరణ్ కుమార్ పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఏటువంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని, వేసవి దృష్య తాగు నీటిని అందుబాటులో ఉంచాలని స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజ లింగంకు సూచించారు. దివ్యాంగుల కోసం వీల్ చైర్లను ఏర్పాటు చేయాలని సూచించారు.



ధర్మారం(బి) లో పోలింగ్ బూత్‌లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

'రైతుల పక్షాన ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే'

బీబీపేట, మే 10: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతులకు వ్యతిరేకంగా ఉంటూ రైతుఅభివృద్ధిని ఏ మాత్రం కాంక్షించదని తెలంగాణ రైతురక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు పాకాల శ్రీహరి అన్నారు. దేశంలోని రాహువు వంటి నరేంద్రమోదీని గద్దెదించే సమయాన్నిరైతులు ఉపయోగించుకోవాలని అన్నారు. అదాని, అంబానీల కొరకే మోదీ పనిచేస్తున్నారని అన్నారు. రైతులకు రుణాలు కూడా అందించే స్థితిలో కేంద్రప్రభుత్వం లేదని అన్నారు. వేల కోట్లు ఏగోట్టి పెట్టుబడిదారులకు కొమ్ముకాస్తుందని అన్నారు. రైతుల పక్షాల నిలబడి ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని అన్నారు. జూన్ 4 తర్వాత ఏర్పడే ఇండియా కుటమి ప్రభుత్వం రైతులకు స్వామినాథన్ సిపార్సులను అమలుచేసి రైతులకు ప్రస్తుత మద్దతు ధర కంటే వెయ్యి నుంచి 2వేలు పెరిగే అవకాశం ఉందని అన్నారు.అనంతరం మాజీ ఎమ్మెల్యే యూసుప్ అలీ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలలో సురేష్‌షెట్కార్‌ను గెలిపించి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కేంద్రంలో అధికారంలోకి తెస్తే డబుల్ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన 100 రోజులలోనే 5 గ్యారెంటిలను అమలుచేసి పేదల పక్షాన నిలబడే ప్రభుత్వంగా నిలిచిందని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సుతారి రమేష్, జిల్లా ఉపాధ్యాక్షుడు భూమాగౌడ్, మండల కార్యదర్శి సలీం, సీనియర్ నాయకులు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న తెలంగాణ రైతు రక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు శ్రీహరి

వైద్యఆరోగ్య శాఖ అధికారిపై ఎస్పీకి ఫిర్యాదు?

● వైద్యులకు అభ్యంతకర మెసేజ్‌లు చేస్తుండడంతో ఉన్నతాధికారుల దృష్టికి విషయం ● ఆ అధికారికి సహకరిస్తున్న ఆ శాఖలోని మరో పైఅధికారిపై కలెక్టర్ సీరియస్ ● కామారెడ్డి జిల్లాలో కలకలం

కామారెడ్డి టౌన్, మే 10: వైద్య ఆరోగ్యశాఖలో ఓ అధికారిపై పలువురు వైద్యులు శుక్రవారం ఎస్పీ సింధూశర్మకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. సదరు అధికారి మహిళ వైద్యులకు అభ్యంతరకర మెసేజ్‌లు చేస్తుండడంతో విసిగిపోయిన వైద్యులు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది. అధికారి వ్యవహార్‌శైలీపై ఎలాంటి చర్యలు తీసుకోకుండా వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్న ఆశాఖలోని మరో పైఅధికారిపై కలెక్టర్ దృష్టికి వెళ్లడంతో ఆయన సీరియస్ అయినట్లు సమాచారం. ప్రతిసారి ఈ శాఖ తీరుపై కలెక్టర్‌కు అనేక ఫిర్యాదులు వస్తుండడంతో ఆ శాఖలోని ఉన్నతాధికారిపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది.అయితే సదరు ఉద్యోగిపై గతంలోనూ అనేక ఆరోపణలు ఉన్నాయి. వైద్యశాఖలో పలు నియమాకాల్లో అవకతవకలు జరిగాయని వాటిని ముందుండి నడిపించాడని, ప్రతిపక్షాలు సైతం సదరు ఉద్యోగితీరుపై అనేక పీర్యాదులు చేసిన ఉన్నతాధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. శాఖలోను అనేక విషయాలలో తలదూర్చడం లాంటి ఎన్ని ఆరోపణలు వచ్చిన సమగ్ర విచారణ జరపకపోవడం, జరిపిన వాటిని మరుగున పడేయడంతో తమను ఇంకేవరు ఎమి చేయలేరని, తాను చేసే ప్రతీ పనిలో ఉన్నతాధికారుల అండ ఉందంటూ వారికి వాటాలు వెళ్తున్నాయంటూ బహిరంగంగానే చెబుతుండడంతో సిబ్బంది ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లడం లేదని సమాచారం. పైగా ఆ శాఖలోని మరో పైఅధికారి నేరుగా ఆయనతో అంటకాగి తిరగడంతో తమ పరిస్థితిని గత కొన్ని నెలలుగా ఎవరికి చెప్పుకోలేక మదనపడుతున్నారని తెలుస్తుంది. ప్రస్తుతం ఆయన వ్యవహర్‌శైలి మరింత మితిమిర డంతో తట్టుకోలేక సదరు అధికారిపై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేసేంత వరకు వెళ్లిందని సమాచారం!!

'ప్రజా వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలి'

కామారెడ్డి టౌన్, మే 10: ప్రజా వ్యతిరేక, మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ సీనియర్ నాయకుడు వీఎల్‌నరసింహారెడ్డి అన్నారు. శుక్రవారం సీపీఐ పార్టీ బీజేపీని వ్యతిరేకిస్తు కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలుకుతుందని పేర్కొంటూ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో మతోన్మాద కార్పోరేట్ విధానాలతో ప్రజల మధ్య విబేదాలు సృష్టిస్తున్న బీజేపీని ఓడించి ఇండియా కూటమి భాగమైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఎంపీ సురేష్ షెట్కార్‌ను గెలిపించాలని ప్రజలకు, సీపీఐనాయకులు,కార్యకర్తలను కోరారు. గత పదిసంవత్సరాల కాలంలో ప్రజల ఆస్తులు అయిన ప్రభుత్వరంగసంస్థలను కార్పోరేట్ సంస్థలతో బీజేపీ పార్టీ కుమ్మకై ప్రైవేటికరణ చేయడం జరిగిందని అన్నారు. నేటికి రైతులు పండించిన పంటకు కనీసమద్దతు ధర చట్టబద్ధత కల్పించలేదని బీజేపీ పాలనలో సుమారు ఒక లక్ష 30వేల మంది రైతులు ఆత్మహత్యలుచేసుకున్నారని అనానరు. రైతులకు రుణమాఫీచేయలేదని కాని కార్పోరేట్ సంస్థలకు 15లక్షల కోట్లరూపాయల బకాయిలు మోదీ ప్రభుత్వం రద్దుచేసిందని అన్నారు.దేశంలో నిరుద్యోగ సమస్య పెరిగిందని కేంద్రం 30లక్షల ఉద్యోగాలను భర్తీచేయలేదని అన్నారు.దేశంలో మహిళలకు, దళితులకు, మైనార్టీలకు రక్షణ కరువైందని అన్నారు.పెట్రోల్, డీజిల్,వంటగ్యాస్,నిత్యావసర వస్తువలు ధరలు విపరితంగా పెరిగాయని తెలిపారు. కార్మిక చట్టాలను కుదింపుచేస్తు,కార్మిక హక్కులను హరింపచేస్తున్నారని అన్నారు. రాజ్యాంగాన్నిమార్చి,అమలులో ఉన్న రిజర్వేషన్ల రద్దుకై బీజేపీ కుట్రచేస్తుందని అన్నారు.ప్రజావ్యతిరేకవిధానాలకు ప్రశ్నించే ప్రజాసంఘాల నాయకులపై,మేధావులపై ఉపాచట్టాలను ప్రయోగించి వేదింపులకు గురిచేస్తుందని అన్నారు. రాజ్యాంగ సంస్థలైన ఈడీ,సీబీఐ,ఈసీ,ఐటీలను దుర్వినియోగం చేస్తు ప్రతిపక్షపార్టీ నాయకులను అవినీతిపరులు అంటూ దాడులుచేసి వారు తమ పార్టీలో చేరిన వెంటనే వారిపైకేసులను ఎత్తివేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు దశరథ్, ప్రవీణ్,రాజు,ఈశ్వర్, దేవయ్య,శివప్రసాద్,రాజేందర్,హనుమండ్లు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను విడుదల చేస్తున్న సీపీఐ నాయకులు

బాన్సువాడలో తేలికపాటి వర్షం

బాన్సువాడ టౌన్, మే 10: వాతావరణంలో చోటు చేసుకుంటున్న మార్పు కారణంగా శుక్రవారం సాయంత్రం బాన్సువాడ పట్టణంలో తేలికపాటి జల్లులతో కూడిన వర్షం కురిసింది. ఉదయం నుంచి ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అయిన ప్రజలు సాయంత్రం వేళలో వీచిన గాలులు , కురిసిన వర్షంతో కాస్త ఉపశమనం పొందారు.

ఇకపై బీసీ వసతి గృహంలో వైద్యసేవలు

ధర్పల్లి, మే 10: మండల కేంద్రంలో గల సామాజిక వైద్య ఆసుపత్రి ఇకపై బీసీ కాలనీలో గల బీసీ వసతిగృహంలో వైద్యసేవలు ప్రజలకు అందుతాయని ఆసుపత్రి సూపరిండెంట్ శివశంకర్, సుశాంత్‌రెడ్డిలు తెలిపారు. ఇకపై రోగులు కొత్త భవనంలోనే చికిత్సలు ఉంటాయన్నారు. ఇందుకు ముందు ప్రభుత్వ 30పడకల ఆసుపత్రిని వంద పడకల ఆసుపత్రిగా నిర్మాణ పనులు చేపట్టనున్న నేపథ్యంలో వైద్యసేవలకు అంతరాయం ఏర్పడుతుందన్న ఆలోచనతో నిరుపయోగంగా ఉన్న బీసీ వసతిగృహంలో వైద్యసేవలకు అన్ని ఏర్పాట్లు చేశామని మండల ప్రజలు గమనించాలని వారు కోరారు.

రాష్ట్రస్థాయి కవితా పోటీల్లో విద్యార్థి ప్రతిభ

ఏర్గట్ల, మే 10: వసుంధర విజ్ఞాన మండలి చెతన్య వేదిక హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ప్రతీ యేటా నిర్వహించే రాష్ట్ర స్థాయి కర్క ముత్తారెడ్డి స్మారక పోటీల్లో తడపాకల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని మహమ్మద్ రిమ్‌షా పర్యావరణ హితమే సామాజిక హితము అన్న అంశంపై రాసిన కవితకు మొదటి బహుమతి గెలుపొందినట్లు పాఠశాల తెలుగు పండితులు ప్రవీణ్ శర్మ తెలిపారు. తర్వలో జరిగే బహుమతుల ప్రధానోత్సంలో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థినికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్దుల్ జావిద్, ఉపాధ్యాయులు బృందం అభినందనలు తెలిపారు.

'పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో ఉపాధి హామీ పథకం'

మెండోర, మే 10: పేదలకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో నాడు కాంగ్రెస్ పార్టీ ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ ముత్యాల సునీల్ కుమార్ అన్నారు. శుక్రవారం మండలంలో కోడిచర్ల, చాకిర్యాల్; సోన్‌పేట్ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు వంద రోజులు పని కల్పించాలని ఉపాధి హామీ చట్టం తీసుకువచ్చి పని కల్పిస్తుందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు ఉపాధి కూలీలను పట్టించుకోలేదని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం రాబోతుందన్నారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొత్తింటి ముత్యంరెడ్డి, రవి, మల్లేష్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

70 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

డిచ్‌పల్లి, మే 10: అక్రమంగా రేషన్ బియ్యం రెండు వాహనాల్లో తరలిస్తున్నరనే ముందస్తు సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు 70క్వింటాళ్ల బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ టాస్క్‌ఫోర్స్ ఓఎస్డీ శ్రీధర్ రెడ్డి తెలిపారు. ఈ దాడుల్లో పోలీసులు అధికారులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్, లక్ష్మయ్య పాల్గొన్నారు.



రేషన్ బియ్యం తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న అధికారులు



హంగర్గలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి

మోసపూరిత హామీలతో మభ్య పెడుతున్నారు : ఎమ్మెల్యే పోచారం

కోటగిరి, మే 10 : కాంగ్రెస్, బీజేపీలు మోసపూరిత హామీలతో ప్రజలను మభ్య పెడుతున్నారని మాజీ స్పీకర్, బాన్సువాడ ఎమ్మెల్యే పోచాచం శ్రీనివాస్‌రెడ్డి విమర్శించారు. పొతంగల్ మండలంలోని కొడిచర్ల, హంగర్గ గ్రామాలలో శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చి ఆరు గ్యారంటీలు రాష్ట్రంలో అమలు కావాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. హంగర్గ గ్రామంలో ఉపాధి కూలీల వద్దకు వెళ్లి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టిందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కావస్తున్నా చేసిందేమి లేదన్నారు. డబుల్ బెడ్ రూమ్ బిల్లుల విషయంలో ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఎన్నికల అనంతరం డబుల్ బెడ్ రూమ్ బిల్లుల కోసం ధర్నా చేస్తామని పేర్కొన్నారు. బీజేపీ ఎంపీ అభ్యర్థి పదేళ్ళ పాటు ఎంపీగా పని చేసి చేసిందేమి లేదన్నారు. అలాంటి వ్యక్తికి ఓటు వేసి మోసపోవద్దన్నారు. బీఆర్ఎస్ పాలనలో అడుగడుగునా అభివృద్ధి కొనసాగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ శంకర్ పటేల్, నాయకులు ఎజాస్ ఖాన్, మల్లేష్, ఉదయ భాస్కర్, సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బసవేశ్వర మహరాజ్ జయంతి

మోర్తాడ్, మే10: మండల కేంద్రంలోని పూలే విగ్రహం వద్ద బసవేశ్వర మహరాజ్ 891జయంతిని దళిత సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా జరిపారు. బసవేశ్వర మహరాజ్ చిత్రపటానికి మల్లారి రిజారాం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జంబవ శీను, అంగులి మలి, తదితరులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్ పార్టీతోనే సామాజిక న్యాయం'

సిరికొండ, మే 10: సమాజంలో కాంగ్రెస్ పార్టీ తోనే ప్రజలకు సామాజిక న్యాయం జరగుతుందని కాంగ్రెస్ పార్టీ నియోజక వర్గం కో ఆర్డీనేటర్ రిటైర్డ్ ఐఆర్ఎస్ అధికారి జరుపుల గోవింద్ అన్నారు. సిరికొండలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశంలో గోవింద్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బి సి, మైనారిటీలకు సామాజికంగా న్యాయం జరుగాలంటే అధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతందన్నారు. గిరిజనులు, ఆదివాసి బిడ్డలకు పోడు భూములు దక్కాయంటే కాంగ్రెస్ పార్టీ పాలనలోనే అని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి లక్షల కోట్ల ఆస్తులను సమాకూర్చే పదేళ్ల బిజెపి పాలనలో ప్రభుత్వ ఆస్తులను అమ్మి ఎస్సీ, ఎస్టీ, బిసిలకు రాజ్యాంగ పరంగా దక్కిన రిజర్వేషన్ల తొలగిస్తుందని ఆరోపించారు. మళ్లీ దేశంలో బిజెపి అధికారంలోకి వస్తే బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చి మనుధర్మ శాస్త్రాన్ని తీసుకొస్తుందన్నారు. మనుధర్మ శాస్త్రం వల్ల మళ్లి అగ్రకుల ఆహంకారం విశృంకలంగా మారుతుందని ఆదేవన వ్యక్తం చేశారు. ఎస్సి, ఎస్టీ ప్రజలపై అగ్రకులస్తుల దాడులు పెరిగి సమాజంలో కులాల మధ్య కుమ్ములాటలు మొదలువుతాయపి గోవింద్ చెప్పారు. ఆదివాసులు, లంబడాలు కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటించాలని జరుపుల గోవింద్ కోరారు. పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి దాని మిత్ర పక్షాలను ఓడించాలని గోవింద్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో సిరికొండ జడ్పీటీసీ సభ్యులు మాలవత్ మాన్‌సింగ్, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ మండల అధ్యక్షులు ఆసీఫ్, మాజీ సర్పంచ్ సంజీవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చందర్, శోభన్, లింగారెడ్డి, గౌస్‌భాషా,ముషీర్,బాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రిలో బాలింత మృతి



ఆసుపత్రిలో ఎదుట బంధువుల ఆందోళన



పిట్ల సుమలత మృతదేహం

● ఆసుపత్రి ఎదుట మృతురాలి బంధువుల ఆందోళన

ఆర్మూర్‌టౌన్, మే 10: ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో శుక్రవారం బాలింత మృతిచెందింది. మాక్లూర్ మండలం కల్లెడ గ్రామానికి చెందిన పిట్ల సుమలత గురువారం పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో డెలివరీ కోసం వెళ్లింది. వైద్యులు ఆపరేషన్ చేయడంతో మాగ బిడ్డకు జన్మనిచ్చింది. కొద్దిసేపటి బాలింత పిట్ల సుమలత (25) మృతి చెందడంతో ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రి ఎదుట ఆందోళనకు దిగారు. సుమలతకు గతంలో రెండు కాన్పులు నార్మల్ డెలివరీ కాగా ప్రస్తుతం ఆపరేషన్ చేయాల్సిందిగా వైద్యులు తెలపడంతో కుటుంబసభ్యులు ఆపరేషన్‌కు అంగీకరించారు. డెలివరీ అయిన కొద్దిసేపటికే బాలింత మరణించడంతో ఆసుపత్రి ఎదుట ఆందోళన దిగారు. విషయం తెలుసుకున్న పోలీస్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకొని వివరాలను అడిగితెలుసుకున్నారు.



నగరంలో ప్రచారం చేస్తున్న ధన్‌పాల్

బీజేపీ అధికారంలో ఉంటేనే హిందువులకు రక్షణ

● అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ

పెద్దబజార్, మే 10: కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉంటేనే హిందువలకు రక్షణ ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం నగరంలోని 41వ డివిజన్‌లో బీజేపీ మహాజన్ సంపర్క్ అభియాన్‌లో భాగంగా ఇంటింటా ప్రచారం నిర్వహించి కరపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశమంతా మోదీ జపం జరుగుతోందని, ప్రజలందరూ ఈ ఎన్నికలను ధర్మానికి అధర్మానికి జరుగుతున్న యుద్ధంగా భావిస్తున్నారని అన్నారు. బీజేపీ విప్లవాత్మక విజయాలు సంక్షేమ పథకాలే బీజేపీని గెలిపిస్తాయని కాంగ్రెస్ ఎన్నికుట్రలు చేసిన ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మే పరిస్థితుల్లో లేరన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలల్లో ప్రజల నమ్మకాన్ని పోగొట్టుకున్నారన్నారు. జూన్ తర్వాత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కూలడం ఖాయమన్నారు. కార్యక్రమంలో నాయకులు సత్యనారాయణ, ఈశ్వర్ రావు, శంకర్, రాహుల్, తదితరులు పాల్గొన్నారు.

ధర్పల్లిలో కాంగ్రెస్ నాయకుల ర్యాలీ



ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

ధర్పల్లి, మే10: మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బీసీ కాలనీ నుంచి గ్రామంలోని ప్రధానవీధులగుండా కొనసాగింది. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని రాహుల్‌గాంధీ ప్రధాని మంత్రి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జీవన్‌రెడ్డి భారీ మెజారిటీ గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్‌రాజ్, గాదరి మనోహర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ మిట్టపల్లి గంగారెడ్డి, అధికారి ప్రతినిధి చెలిమెల నర్సయ్య, సుధాకర్‌రెడ్డి, వీడీసీ చైర్మన్ అర్గుల్ రాజేశ్వర్‌రెడ్డి, ప్రవీన్‌రెడ్డి, ఆర్మూర్ రంజిత్‌రెడ్డి, భూపాల సుబాష్, శ్రీధర్‌గౌడ్, లింబాగౌడ్, శ్రీనివాస్, అబ్దుల్‌అమీద్, రమేష్ గౌడ్, దాసరి గంగాధర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం'



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న ముత్యాల సునీల్‌కుమార్


ముప్కాల్, మే 10: ప్రజా సంక్షేమ పథకాలు అమలు కావాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, రాష్ట్రంతోపాటు దేశంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావాలని ముత్యాల సునీల్‌కుమార్ అన్నారు. శుక్రవారం పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా ముప్కాల్ మండలం కొత్తపల్లి గ్రామంలో ఉపాధి పనులు చేస్తున్న కూలీలతో సునీల్‌కుమార్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకాన్ని ప్రవేశపెట్టింది కాంగ్రెస్ పార్టీయేనని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉపాధికూలీలకు రూ.400 జీవనభృతి పెంచుతుందని, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని కూలీలను కోరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు మగ్గిడి ముత్యం రెడ్డి, డీసీసీ డెలిగేట్ కార్యదర్శి జైడి చందరవి, బద్దం సాగర్, మహిపాల్, నర్సారెడ్డి, లక్ష్మణ్, సురేష్‌గౌడ్, చిన్నారెడ్డి, కార్యకర్తలుపాల్గొన్నారు.

రైల్వే గేటును ఢీకొని ఒకరికి గాయాలు

ఎడపల్లి, మే10: ఎడపల్లి మండల కేంద్రానికి చెందిన కుర్మ మల్లయ్య శుక్రవారం మండల కేంద్రంలోని రైల్వే గేటుకు ఢీకొనడంతో తలకు తీవ్ర గాయాలు అయ్యాయి. మల్లయ్య పాత బస్టాండు నుంచి నయాబాద్ వెళ్లే క్రమంలో ఎడపల్లి రైల్వేగేటు వచ్చాడు. అదే సమయంలో రైలు వస్తుండడంతో గేటు కీపరుగేటు వేస్తుండగా గేటు దాటేందుకు వెళ్లగా గేటు తగిలి తలకు తీవ్రగాయమై అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. దీంతో స్థానికులు అంబులెన్సులో జిల్లా ప్రభుత్వ అస్పత్రికి తరలించారు.

కాంగ్రెస్‌తోనే బలహీనవర్గాల అభివృద్ధి

● రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి

డిచ్‌పల్లి, మే10: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే బలహీనవర్గాల అభివృద్ధి సా ధ్యమని రూరల్ ఎమ్మెల్యే డా.భూపతిరెడ్డి అన్నారు. శుక్రవారం సాయంత్రం డిచ్‌పల్లి ఓ కల్యాణ మండపంలో జరిగిన గంగపుత్రుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే భూ పతిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సామాజిక న్యాయం జరుగుతుందని, రాష్ట్ర కేబినెట్‌లో ముగ్గురు దళిత నాయకులు మంత్రి పదవులు ఇచ్చి గౌరవించి న ఘనత సోనియాగాంధీ, రాహుల్ గాంధీలకే దక్కుతుందన్నారు. కాంగ్రె స్‌కు ఓటేసి జీవన్‌రెడ్డిని ఎంపీగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు శేఖర్ గౌడ్, కంచెట్టి గంగాధర్, అమృత పూర్ గంగాధర్ పాల్గొన్నారు.



ఎల్‌ఈడీ స్ర్కీన్ ద్వారా వివరిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది

బాలల చట్టాలపై అవగాహన ఉండాలి

ధర్పల్లి మే10: బాలల హక్కులు, చట్టాలపై ప్రతీఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అంగన్‌వాడి సూపర్‌వైజర్ బుజ్జి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో బాలల హక్కులపై ఎల్‌ఈడీ స్ర్కీన్ ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలల హక్కుల చట్టం గురించి బాలల రక్షణపై తల్లిదండ్రులకు అవగాహన కలిగి ఉండాలన్నారు. చిన్న వయస్సులోనే పిల్లలకు వివాహాలు జరిపించరాదన్నారు. బాల్యవివాహాలు చట్టవిరుద్ధమని, వీటిని ప్రోత్సహిస్తే చర్యలు తప్పవన్నారు. కార్యక్రమంలో బాల్యరక్షణ సిబ్బంది జోష్న, స్రవంతి, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

ఇందల్వాయి, మే10: ఇందల్వాయి పోలీస్‌స్టేషన్ పరిధిలోని వెంగల్‌పాడ్ తాండా వద్ద శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయని స్థానికులు తెలిపారు. వెంగల్‌పాడ్ తండాకు చెందిన బానాజి తన బైకుపై ఇందల్వాయి వెళ్తుండగా ధర్పల్లి నుంచి నిజామాబాద్ వెళ్తున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో బానాజి కాలు విరిగింది. స్థానికులు వెంటనే కారులో ప్రయాణిస్తున్న వారిని పట్టుకొని పోలీసులకు అప్పగించి క్షతగ్రాతుడిని 108 వాహనంలో జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

విద్యుత్‌షాక్‌తో రెండు గేదెల మృత్యువాత



ఘటనాస్థలం వద్ద మృతిచెందిన గేదెలు

ఆర్మూర్‌టౌన్, మే10: పట్టణంలోని యానంగుట్ట శివారు ప్రాంతంలో విద్యుత్‌షాక్‌తో రెండు గేదెలు మృతిచెందాయి. ఇటీవల వీ చిన ఈదురుగాలులకు గుమ్ముల ఎర్రన్న, శివరాజ్ పల్లి నారాయణకు చెందిన గేదెలు యానంగుట్ట శివారు ప్రాంతంలో మేతకు వెళ్లగా.. విద్యుత్ తీగలు తెగి నీటిలో పడడంతో రెండు గేదెలకు విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతిచెందాయి. సంఘటన స్థలాన్ని అధికారులు పరిశీలించారు. దీంతో సుమారు రూ.2లక్షల ఆస్తినష్టం జరిగినట్లు పాడి రైతులు పేర్కొన్నారు.

దొంగతనం కేసులో ఇద్దరి అరెస్టు

మోర్తాడ్, మే10: మండలంలోని తిమ్మాపూర్ గ్రామంలో మూడు రోజులక్రితం జరిగిన దొంగతనం కేసులో ఇద్దరు నిందితులను అరెస్టు చేశామని భీమ్‌గల్ సీఐ శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపూర్‌కు చెందిన రంగుల శ్రీనివాస్‌గౌడ్, తుపాకుల రాకేష్ ఇళ్లలో దొంగతనం జరిగినట్లు తెలిపారు. స్థానికంగా దొరికిన ఆధారల మేరకు కోటగిరి మండలం సుంకిని గ్రామానికి చెందిన చాకలి రాజు, అంకాపూర్‌కు చెందిన గోపి ఇద్దరు కలిసి ఇళ్లలో గల తాళలు పగులగొట్టి బీరువాలో గల రెండున్నర మాసల బంగారం, ఐదు తులాల వెండి ఒక బైక్, దొంగతనం చేశారని సీఐ వెల్లడించారు. సంఘటన స్థలంలో ఆధారాలతో నిందితులను శుక్రవారం అదుపులోకి తీసుకొని వారి నుంచి బంగారం, వెండి, బైక్ రికవరీ చేసి కోర్టుకు పంపామని సీఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సై అనిల్‌రెడ్డి, ఎఎస్సై, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌లో ఏర్పాట్లు ముమ్మరం



పోలింగ్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలో ఏర్పాట్లు

డిచ్‌పల్లి, మే 10: పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా నిజామాబాద్ రూరల్, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవీఎం, వీవీ ప్యాడ్‌ల డిస్ట్రిబ్యూషన్ సుద్దపల్లి శివారులో గల సీఎంసీలో జరగనుంది. ఇందుకోసం అధికారులు ఏర్పాట్లు ముమ్మరం చేశారు. సీఎంసీ ఆవరణలో షామీయనాలు వేశారు. హైమాస్ట్ లైట్లను ఏర్పాట్లు చేస్తున్నారు. ఆకస్మత్తుగా విద్యుత్ అంతరాయం ఏర్పాడితే ముందస్తుగా జనరేటర్‌ను సైతం అందుబాటులో ఉంచారు. ఓట్లలెక్కింపు చేపట్ట నున్న సీఎంసీ కళాశాలలోనే పార్లమెంట్ సెగ్మెంట్ పరిధిలోని నిజామాబాద్ అర్బన్, నిజామాబాద్ రూరల్, అసెంబ్లీ నియోజకవర్గాల డిస్ట్రిబ్యూషన్ రిసీవింగ్ సెంటర్‌ను నిర్వహిస్తున్నారు. దీంతో ఏర్పాట్లు వేగవంతంగా చేస్తున్నారు. ఇదివరకే కలెక్టర్ సీఎంసీని పరిశీలించి అధికారులకు పలు సూచనాలు చేశారు.

రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీ విజేత వేల్పూర్

ఏర్గట్ల, మే10: మండలంలోని తాళ్లరాంపూర్ గ్రామంలో తుమ్మల రాజు స్మారకార్థం తాళ్లరాంపూర్ గ్రామంలో రెండురోజులపాటు నిర్వహించిన రాష్ట్రస్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతిని వేల్పూర్ గెలుపొందగా, రెండో బహుమతి కోరుట్ల జట్టు, మూడో స్థానంలో కరీంనగర్, నాల్గో స్థానంలో నిజామాబాద్ జట్లు గెలుపొందారు. మొదటి జట్టుకు రూ.25వేలు, రెండో జట్టుకు 12వేలు, మూడో జట్టుకు 5వేలు, నాల్గో జట్టుకు 3వేలతోపాటు షీల్డు, మెమొంటోలను శుక్రవారం జిల్లా కబడ్డీ ప్రధానకార్యదర్శి గంగాధర్‌రెడ్డి అందజేశారు. కార్యక్రమంలో వ్యాయమా ఉపాధ్యాయులు సంజీవ్, స్టేర్ రిఫరి అనిల్, రాజేశ్వర్, ఆనంద్, బ్రీజేష్, జైపాల్, ముత్తెన్న, సాయిలు, మధు పాల్గొన్నారు.

ప్రతీ వాహనాన్ని తనిఖీ చేయాలి

● తహసీల్దార్ కె.గజానన్

పెర్కిట్, మే10: ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని తహసీల్దార్ కె.గజానన్ ఆదేశించారు. ఆర్మూర్ మున్సిపల్ పరిధిలోని పెర్కిట్ శివారులో బైపాస్ వద్ద తహసీల్దార్ కె.గజానన్ శుక్రవారం వాహనాలను తనిఖీ చేశారు. లోక్‌సభ ఎన్నికలలో భాగంగా సరైనా ఆదారాలు డబ్బులు తీసుకువెళ్లే సీజ్ చేస్తామని ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు.

కళతప్పిన మినీ ట్యాంక్‌బండ్!

● ట్యాంక్‌బండ్‌పై ఏపుగా పిచ్చిమొక్కలు ● రథం చెరువు నిండా గుర్రపుడెక్క ● కలగానే బోటింగ్ సౌకర్యం ● కబ్జాకు గురైన రాథం చెరువు ● రూ.కోట్ల ప్రజాధనం వృథా



మినీట్యాంక్ బండ్‌పై ఏపుగా పెరిగిన పిచ్చి మొక్కలు



సీసీ రోడ్డుపై ఏర్పడిన పగుళ్లు



రాథం చెరువులో నిండుగా పెరిగిన గుర్రపు డెక్క

భీమ్‌గల్ రూరల్, మే 10: మిషన్ కాకతీయ పనుల్లో భాగంగా చేపట్టిన రాథం చెరువు మినీ ట్యాంక్ బండ్ కళతప్పింది. మినీ ట్యాంక్ బండ్ పనుల్లో నాణ్యతా లోపాలు కనిపిస్తున్నాయి. ప్రజలకు ఆహ్లాదాన్ని పంచాల్సిన రాథం చెరువు మినీట్యాంక్ బండ్ కళతప్పి కళాహీనంగా మారింది. చెరువువిస్తీర్ణం సరిహద్దులు గుర్తించకుండానే పనులు చేపట్టి, నాణ్యత లేకుండా నిర్మించిన కట్టకు పగుళ్లు ఏర్పడ్డాయి. రాథం చెరువు విస్తీర్ణం సుమారు 76ఎకరాల్లో ఉండడంతో మినీ ట్యాంక్ బండ్ నిర్మాణం కోసం 2019లో అప్పటి ప్రభుత్వం రూ.5.90 కోట్ల కేటాయించింది. ఈ నిధులతో కట్టనిర్మాణం, ఉద్యానవనం, విద్యుత్‌దీపాలు, బోటింగ్ సౌకర్యం ఏర్పాటు చేయాల్సి ఉంది. పనుల నిర్వహణను నీటి పారుదల శాఖకు అప్పగించింది. ముందుగా చెరువు కొలతలు సరిహద్దులు నిర్ణయించాకే పనులు చేపట్టాలనే నిబంధనను ఆ శాఖ పరిణలోకి తీసుకోలేదు. అంతా గుత్తేదారు ఇష్టాయిష్టాలకు వదిలేశారు. అప్పటినుంచి పనులన్నీ నాసిరకంగా జరిగాయి. నిబంధనల ప్రకారం పనులు ప్రారంభం కాకముందే ఆక్రమణకు గురైన రాథం చెరువు సరిహద్దులు గుర్తించాలి. కానీ చెరువు పరిధిలోని ఆక్రమణలను ఇప్పటివరకు తొలగించలేదు. చెరువు చుట్టూ వేయాల్సిన రోడ్డును వేయలేదు. పనుల్లో నాణ్యత లోపించడంతో కట్టపై సీసీ రోడ్డు పగుళ్లకు గురవుతోంది. సాయంత్రం అయ్యిందంటే మందుబాబులకు అడ్డాగా మారుతోంది.

● పైపై పూతలతోనే..

'పైపై పూత నిధుల కాజేత' అన్న చందంలా మారింది భీమ్‌గల్ పట్టణంలోని రాథం చెరువు మినీట్యాంక్ బండ్ పనులు. కోట్ల రూపాయల ప్రజాధనం వృథాగా మారుతోంది. మినీట్యాంక్ బండ్‌పై పిచ్చి మొక్కలు మొలిచాయి. చెరువు నిండా గుర్రపు డెక్క నిండిపోయింది. పనులు ఇప్పటివరకు పూర్తికాలేదు. 2019లో అప్పటి పర్యాటక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు, రోడ్డు భవనాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి చేతుల మీదుగా మినీట్యాంక్ బండ్ పనులను ప్రారంభించారు. భీమ్‌గల్ పట్టణ ప్రజలకు ఎంతగానో ఆహ్లాదాన్ని పంచుతుందనుకున్న మినీ ట్యాంక్ బండ్ నిండా గుర్రపుడెక్క పెరిగిపోయింది. బోటు శికారు కలగానే మిగిలిపోయిందనే చెప్పొచ్చు. చెరువు చుట్టూ వేయాల్సిన రోడ్డు పనులు ఇప్పటివరకు పూర్తికాలేదు. రాథం చెరువు పరిధిలోని ఆక్రమణలకు గురైన కబ్జాలను ఇప్పటివరకు తొలగించలేదు. కట్టపై వేసిన సీసీ రోడ్డుపై నాణ్యతాలోపం కారణంగా పగుళ్లు ఏర్పడ్డాయి. నాసీరకంగా రైలింగ్ పనులు చేపట్టడంతో కూలిపోతున్నాయి. కట్టపై పిచ్చిమొక్కలు మొలిచాయి. ఉదయం పర్యాటకులు వాకింగ్ చేయడానికి కూడా వీలులేకుండా పోయింది. ఇదిలా ఉండగా.. ఉద్యానవనం ఊసేలేదు. తూతూమంత్రంగా పనులు చేపట్టారన్న ఆరోపణలు ఉన్నాయి. సంబంధిత శాఖ అధికారులు రాథం చెరువు మినీ ట్యాంక్ బండ్‌లో జరిగిన పనులపై పూర్తిస్థాయిలో విచారణ చేపట్టాలని భీమ్‌గల్ పట్టణ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. రాథం చెరువు మినీట్యాంక్‌ను పర్యాటక కేంద్రంలా తీర్చిదిద్దాలని కోరుతున్నాయి.

ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య


గోత్రాల విక్రమ్ (ఫైల్)

దోమకొండ, మే 10: ఆర్థిక ఇబ్బందులు భరించలేక దోమకొండకు చెందిన గోత్రాల విక్రమ్(26) అనే యువకుడు చెరువులో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై గణేష్, గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం.. విక్రమ్ ఓ యూట్యూబ్ చానల్‌లో విలేకరిగా, పేయింటర్‌గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా అతను ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్నాడు. కాగా గురువారం సాయంత్రం ఇంట్లో నుంచి బయటకు వెళ్లిన విక్రమ్ అతని మిత్రుడికి ఫోన్ చేసి ఆర్థిక ఇబ్బందులు భరించలేక దోమకొండ కుడి చెరువులో పడి చనిపోతున్నానని చెప్పాడు. వెంటనే అతని మిత్రుడు విక్రమ్ కుటుంబ సభ్యులకు విషయం తెలియజేయడంతో వారు చెరువు వద్దకు చేరుకుని వేతుకగా చెరువులో విక్రమ్ చెప్పులు తేలియున్నవి. అక్కడే కొద్ది దూరంలో బైక్ ఉందని విక్రమ్ కనబడలేదని చెరువులో, చుట్టు పక్కల వెతికినా ఆచూకీ దొరకలేదు. 10న శుక్రవారం ఉదయం 7 గంటలకు విక్రమ్ యొక్క శవం చెరువులో తేలియడగా గుర్తించినట్లు తెలిపారు. సంఘటన స్థలానికి ఎస్సై గణేష్ తన సిబ్బందితో చేరుకుని మృతదేహాన్ని ఈతగాళ్లతో బయటకు తీసి పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు ఎస్సై తెలిపారు. మృతుడి భార్య భార్గవి ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

'కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే

దేశం అధోగతి పాలవుతుంది'

ఎల్లారెడ్డి, మే 10: కుంభకోణాల కాంగ్రెస్ పార్టీని నమ్ముకుంటే దేశం అధోగతి పాలవుతుందని ఎమ్మెల్యే రాజాసింగ్ అన్నారు. శుక్రవారం ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీచౌక్‌లో బీజేపీ రోడ్ షోలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు ప్రతీసారి బీజేపీ నాయకులు రాముని గుడి రాముని ఫొటో చూపించి ప్రజలను ఓట్లు అడుగుతున్నారని ప్రచారం నిర్వహిస్తున్నారన్నారు. మేము హిందువులం కాబట్టి రామాలయం గుడి కట్టాం రాముడుని పూజిస్తున్నాం. కాంగ్రెస్ వాళ్లకు దమ్ముంటే కృష్ణుని ఆలయం కట్టి చూపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి కుటుంబ పాలననే ముఖ్యమని, మోదీ కుటుంబం ప్రజలే అన్నారు. అదే విధంగా బీబీ పాటిల్‌ను కూడా మూడో సారి ఎంపీగా గెలిపించాలని, కమలం పువ్వుకు ఓటు వేసి బీబీ పాటిల్‌ను భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎంపీ అభ్యర్థి బీబీ పాటిల్, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి, బాణాల లక్ష్మారెడ్డి, నేరళ్ల అంజనేయులు, మండల అధ్యక్షుడు నర్సింలు, పట్టణ అధ్యక్షుడు సతీష్, దేవేందర్, బాలకిషన్ తదితరులు పాల్గొన్నారు.


భిక్కనూరులో కేసు వివరాలను వెల్లడిస్తున్న పోలీసులు

మహిళ హత్య కేసును ఛేదించిన పోలీసులు

భిక్కనూరు, మే 10: రెండు సంవత్సరాల క్రితం నమోదైన మహిళ మిస్సింగ్ కేసులో ఎలాంటి ఎలాంటి ఆధారాలు, ఆచూకీ లభించకపోవడంతో స్పెషల్ కేసుగా దర్యాప్తు చేపట్టి నిందితుడిని పట్టుకుని రిమాండ్‌కు తరలించిన సంఘటన భిక్కనూరు పోలీసుస్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శుక్రవారం భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో ట్రైనీ ఐపీఎస్ కాజోల్ సింగ్, డీఎస్పీ నాగేశ్వర్‌రావు వివరించారు. భిక్కనూరు మండలంలోని లక్ష్మీనగర్ తండాకు చెందిన సంధ్య కనిపించడంలేదని ఆమె భర్త గోపి 14 సెప్టెంబర్ 2022లో భిక్కనూరు పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు చేపట్టగా సంధ్య ఆచూకీ లభించలేదు. ఎస్పీ సింధూశర్మ ఆదేశాలతో ప్రస్తుతం జిల్లాలో కనుగొనబడలేని కేసులను స్పెషల్ కేసులుగా పరిగణించి దర్యాప్తు చేయ్యడం ప్రారంభించామని, ఇందులో బాగంగా సంధ్య మిస్సింగ్ కేసులో దోమకొండ మండలం చింతమాన్‌పల్లి గ్రామానికి చెందిన జంగంపల్లి మహేష్‌ను కొన్నిఆధారాలతో అదుపులోకి తీసుకుని విచారించామన్నారు. ఈ విచారణలో నిందితుడు సంధ్యను హత్య చేసినట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు. కాగా సంఘటన స్థలంలో మృతురాలి పుర్రె, ఎముకలు, టిఫిన్‌బాక్స్, చేతిగడియారంతో పాటుగా నిందితుడు దాచి ఉంచిన బంగారు వస్తువులను మృతిరాలి భర్త గుర్తించడంతో నిందితుడిని జుడిషీయల్ రిమాండ్‌కు తరలించామని తెలిపారు.

సజ్జనార్‌పై ఈసీ చర్యలు తీసుకోవాలి

- జీవన్‌మాల్‌పై కక్ష సాధింపు చర్యలు
- బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు జీవన్‌రెడ్డి

సుభాష్‌నగర్, మే 10: ఆర్టీసీ ఎండీ సజ్జనార్ కాంగ్రెస్ పార్టీకి తొత్తుగా వ్యవహరిస్తున్నాడని, సజ్జనార్‌పై కేంద్ర ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే, నిజామాబాద్ జిల్లా అధ్యక్షుడు ఆశన్నగారి జీవన్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోడ్ దృష్టిలో పెట్టుకోకుండా ఆర్మూర్‌లోని జీవన్‌మాల్‌ను సీజ్ చేస్తామంటూ నోటీసులు ఇవ్వడంతోపాటు తన పేరును చెడగొట్టేలా వాఖ్యలు చేస్తున్నారని మండిపడ్డారు. రూ.7.5 కోట్లు బకాయి ఉండగా.. అందులో కొంతమొత్తం చెల్లించామని, మిగతాది త్వరలోనే కడతామని చెప్పినా మాల్ సీజ్ చేస్తామని కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని గురువారం జీవన్‌మాల్‌లో సుమారు 200 మందిని అక్రమంగా చొరబడి భయభ్రాంతులకు గురిచేశారని అన్నారు. ఇప్పటికే ఎండీ సజ్జనార్‌పై స్థానిక ఏసీపీపై ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదుచేశామని తెలిపారు. సజ్జనార్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని లేఖ రాసినట్లు తెలిపారు. ఇప్పటికే 1.76కోట్ల జీఎస్టీ చెల్లించామని, ఆ సొమ్మును కేంద్రానికి చెల్లించలేదని, ఈ అంశంపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో కొత్త బస్సుల కొనుగోళ్లు, స్క్రాప్ అమ్మకం, టైర్ల కొనుగోలు వంటి వాటిలో పెద్దఎత్తున కమీషన్ తీసుకున్నట్లు ఆరోపణలపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

అగ్రనేతలపైనే ఆశలు



- నేడు కాంగ్రెస్ భారీ రోడ్‌షో
- హాజరుకానున్న ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి
- అగ్రనేతల ప్రసంగంపై ఆ పార్టీ అభ్యర్థి ఆశలు
- పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పలు హామీలు కురిపిస్తారని ధీమా
- సీఎం రేవంత్ రెడ్డి స్పీచ్‌పై ప్రజల్లోనూ ఆసక్తి

కామారెడ్డి(ఆంధ్రజ్యోతి), మే10: పార్లమెంట్ ఎన్నికల ప్రచారం శనివారంతో ముగియనుంది. ఇందులో భాగంగా ప్రధాన పార్టీలు పలువురు ముఖ్యనేతల చేత ప్రచారం నిర్వహించేందుకు ప్లాన్ చేశాయి. ప్రధానంగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ జహీరాబాద్ పార్లమెంట్‌పై జెండా ఎగురవేయాలనే లక్ష్యంతో ముమ్మరంగా ప్రచారం చేపడుతూ వచ్చింది. ప్రచారానికి చివరి రోజైన అగ్రనేతలతో ప్రచారం నిర్వహించాలని జిల్లా కాంగ్రెస్ నేతలు నిర్ణయించారు. ఇప్పటికే పార్లమెంట్ పరిధిలో అభ్యర్థి సురేష్ షెట్కార్ తరఫున అందోల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి బహిరంగసభను నిర్వహించారు. శనివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డిల రోడ్‌షోను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

నేడు ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డిల రోడ్‌షో

ఈనెల 8వ తేదీన ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డిల సభ నిర్వహించాలని నిర్ణయించినప్పటికీ అనివార్య కారణాల వల్ల 11కు వాయిదా వేశారు. దీంతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సభ వేదిక ఏర్పాట్లను సైతం చేశారు. కానీ ఈ సభ కార్యక్రమంలోనూ స్వల్ప మార్పులు చేశారు. సభను రద్దు చేసి కేవలం రోడ్‌షో మాత్రమే నిర్వహించనున్నారు. కామారెడ్డికి కాంగ్రెస్ అధినేత ప్రియాంకగాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిలు మధ్యాహ్నం 3 గంటలకు చేరుకుని రైల్వేస్టేషన్ ఇందిరాగాంధి విగ్రహం నుంచి రోడ్‌షో ప్రారంభించి సిరిసిల్లా రోడ్డులోని పొట్టి శ్రీరాములు విగ్రహం, జయప్రకాష్ నారాయణ విగ్రహం మీదుగా రోడ్‌షో నిర్వహిస్తారు. అనంతరం సుభాష్‌రోడ్డులో కార్నర్ మీటింగ్ ఏర్పాటు చేయనున్నారు.

జిల్లాపై హామీలు కురిపించేనా?

కామారెడ్డి జిల్లా కేంద్రంలో శనివారం కాంగ్రెస్ అధినేత ప్రియాంక గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిల రోడ్‌షో నిర్వహించనున్నారు. ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్ తరఫున వీరు ప్రచారం చేయనున్నారు. అయితే ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మొట్టమొదటిసారిగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి జిల్లాలో పర్యటించనున్నారు. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి ప్రసంగంపై అటు కాంగ్రెస్ వర్గాల్లోనే కాకుండా ప్రజల్లో ఆసక్తి నెలకొంటుంది. మొదటి సారిగా కామారెడ్డికి వస్తున్నందున సీఎం రేవంత్‌రెడ్డి ఎన్నికల సందర్భంగా జిల్లాపై ఏమైన వరాలు కురిపిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు. కామారెడ్డిలో మహిళ డిగ్రీ కళాశాల, రైల్వే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, పెండింగ్‌లో ఉన్న కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తి చేయడం, డెయిరీ కళాశాలలో పీజీ కోర్సులు ఇందిరాగాంధీ స్టేడియంలో ఆధునికీకరణ, ఎల్లారెడ్డి, జుక్కల్ ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇళ్ల మంజూరు తదితర అంశాలపై ప్రస్తవిస్తారని అంతా భావిస్తున్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో

మాచారెడ్డి, మే 10: రైతులు వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం పాల్వంచ గ్రామంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. నాలుగు రోజుల నుంచి కేంద్రాలకు లారీలు రాకపోవడంతో కొనుగోలు నిలిచిపోయాయని తెలిపారు. ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యానికి సకాలంలో కొనకపోవడంతో తీవ్రంగా నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఉదయం పూట ఎండలు కాస్తుండడం, సాయంత్రం వేళల్లో ఈదురు గాలులతో కూడిన వర్షం కురుస్తుండడంతో కొనుగోలు కేంద్రాల్లో ఉన్న వరి ధాన్యం తడిసిపోతుందని తెలిపారు. నాలుగు రోజుల నుంచి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అలాగే ఉండిపోయిందని ఒక్క లారీ కూడా లోడ్ చేసుకోవడానికి రావడం లేదని ఆందోళన చెందారు. వెంటనే వరి ధాన్యంను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల రాస్తారోకో విషయం తెలుసుకున్న ఎస్ఐ, సొసైటీ సీఈవో చంద్రారెడ్డి అక్కడికి చేరుకుని రైతులతో మాట్లాడారు. రైస్‌మిల్లుల్లో వరి ధాన్యం అన్‌లోడ్ చేయకపోవడం వల్లనే ఇలా జరుగుతుందని ఆ రైస్‌మిల్ యాజమాన్యాలు వరి ధాన్యం తీసుకోం ధాన్యం నిల్వ చేయడానికి స్థలం కూడా లేదని చెప్పడంతో లారీలు రైస్‌మిల్లుల్లోనే ఆగిపోయాని తెలిపారు. పై అధికారులు రైస్‌మిల్లర్లతో మాట్లాడిన ఫలితం లేకుండా పోయిందని తెలిపారు.


పాల్వంచలో రైతులను సముదాయిస్తున్న అధికారులు

ప్రతీ గింజను కొనుగోలు చేయాలి

బీబీపేట: బీబీపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పరిధిలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు గత 5 రోజులుగా మూతపడడాన్ని నిరసిస్తూ రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 5 రోజులుగా బీబీపేట సొసైటీ పరిధిలోని కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయడం లేదని వారు వాపోయారు. కల్లాలో సుమారు 2400 వరిధాన్యం బస్తాలు నిలిచిపోయాయని అన్నారు. రైస్‌మిల్ యాజమన్యాలు లారీ అందుబాటులో లేవని లారీలతో ధాన్యం అన్‌లోడ్ కాలేదని కల్లబొల్లి మాటలు చెబుతున్నారని అన్నారు. దీనిపై చైర్మన్ కాని, కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట రమణారెడ్డి గాని, ప్రభుత్వం కాని చర్యలు తీసుకోకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని అన్నారు. రైతులకు సంఘీభావం తెలిపిన జడ్పీవైస్ చైర్మన్ ప్రేమ్‌కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయాంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేసి వారంలోపు ఖాతాలో డబ్బులు జమ చేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలమణి, సొసైటీ డైరెక్టర్‌లు దేవునిపల్లి శ్రీనివాస్, తలారి రాజయ్య, రైతులు పాల్గొన్నారు.


బీబీపేటలో రాస్తారోకో చేస్తున్న రైతులు

సీఎం మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

- కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

కామారెడ్డిటౌన్, మే 10: ఆరు గ్యారెంటీల పేరుతో మాయచేసి గద్దెనెక్కిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మాటలను ప్రజలు నమ్మే పరిస్థితిల్లో లేరని కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని వీక్లీమార్కెట్ నుంచి స్టేషన్‌రోడ్డు గుండా నిజాంసాగర్ చౌరస్తా వరకు భారీ ఎత్తున బీజేపీ ప్రజామద్దతు ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరమణరెడ్డి మాట్లాడుతూ.. నెలల వ్యవధిలోనే నిలకడలేని, బూత్ మాటలతో సీఎం రేవంత్‌రెడ్డి వ్యవహార్శైలి బయటపడుతుందన్నారు. రాష్ట్రానికి బీజేపీ ఏం ఇచ్చిందని అడుగుతున్నారని రామగుండం పర్టిలైజర్, బీజేపీ ఇచ్చిందికాదా, సింగరేణి బొగ్గుగనులు, కేంద్రీయ విద్యాలయాలు, కరోనా సమయంలో ప్రజలకు వ్యాక్సిన్ అందించడంతో పాటు విదేశాలకు అందించింది బీజేపీ ప్రభుత్వం కాదా ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం బీజేపీ చేసిన పనులు ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ పేరు చెప్పి ఓటు అడిగే పరిస్థితుల్లో లేదని అన్నారు. కానీ మేము విశ్వగురువు స్థాయిలో దేశాన్ని నిలిపేందుకు కృషిచేస్తున్న ప్రధాని నరేంద్రమోదీ పేరు చెప్పి ఆయన చేసిన పనులను వివరించి ఓటు అడుగుతున్నామని అన్నారు. 10ఏళ్ల కాలంలో ఏనాడు కూడా బూతు పదాలు లేకుండా,ఎలాంటి స్కాంలు లేకుండా పరిపాలన అందించిన నేత నరేంద్రమోదీ అన్నారు. ఆయన సారథ్యంలోనే రాష్ట్రంలోని 17 ఎంపీ సీట్లలో 17సీట్లు గెలుస్తామని అన్నారు. గత ముఖ్యమంత్రి కేసీఆర్ హిందుగాళ్లుబొందుగాళ్లు అనడం, నోటికి ఎంతవస్తే అంతా మాట్లాడడంతో ప్రజలు తమ ఓట్లతో బాదితే ఫౌంహౌజ్‌కు పరిమితమయ్యాడని, ఇప్పుడున్న ముఖ్యమంత్రి అంతకు మించి బూతులు మాట్లాడుతున్నాడని ఉన్నది చెటాకు అయితే మా ట్లాడేది కిలోలలో ఉందని అన్నారు. ఢిల్లీకి పోయి నువ్వు ఆర్ఎస్ఎస్.. నేను ఆర్ఎస్ఎస్, నువ్వు ఏబీవీపీ.. నేను ఏబీవీపీ అని నాకు నీ దయ కావాలని, కేంద్రప్రభుత్వ పథకాలను గ్రామస్థాయి వరకు తీసుకెళ్తామని చెబితే గత ముఖ్యమంత్రి ప్రజలను పట్టించుకోలేదని అభివృద్ధిని విస్మరించారని యువకుడు అభివృద్ధి చేస్తానని అడుగుతున్నాడని రాష్ట్రానికి ప్రధాని నరేంద్రమోదీ రూ.9వేల కోట్లు రిలీజ్ చేశాడని అన్నారు. అదే విధంగా ఇటీవల కామారెడ్డిలో గత ముఖ్యమంత్రి కేసీఆర్ కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యేను గెలిపిస్తే 30లక్షలు అకౌంట్లలో వేశాడా అని అడిగారంటా నేను ఎప్పుడు ప్రజలకు వేస్తానని చెప్పలేదని అన్నారు. అహంకారపూరిత వైఖరితో ఆయన బహిరంగసభల నుంచి కార్నర్ మీటింగ్‌లకు వచ్చాడని తాము కార్నర్‌మీటింగ్‌ల నుంచి బహిరంగ సభలకు వచ్చామని అన్నారు. ప్రస్తుతం జహీరాబాద్ స్థానం నుంచి పోటిచేస్తున్న బీబీపాటిల్ సౌమ్యుడని ఏది అడిగిన ప్రజలకు చేసి పెట్టె మనస్సున వాడని అన్నారు. ఆయనను ఎంపీగా గెలిపించి నరేంద్ర మోదీకి మరింత బలం చేకురిస్తే మేమిద్దరం కలిసి కామారెడ్డి నియోజకవర్గ రూపురేఖలు మార్చేస్తామని అన్నారు. కామారెడ్డి పట్టణంలోని రైల్వే బ్రిడ్జి, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, అన్ని రకాల మార్కెట్‌లు, తదితర అన్ని అభివృద్ధి పనులు చేయవచ్చని నియోజకవర్గంలో అన్ని గ్రామాలను అభివృద్ధి మాయం చేయవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు,కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



కామారెడ్డి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న బీజేపీ శ్రేణులు


భిక్కనూరులో కాంగ్రెస్ నాయకులు సంబరాలు నిర్వహిస్తున్న దృశ్యం

కాంగ్రెస్ నాయకుల సంబరాలు

భిక్కనూరు, మే 10: వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ఇచ్చిన మాట ప్రకారం నష్టపరిహారం చెల్లించడంతో మండల కాంగ్రెస్ నాయకులు శుక్రవారం సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలోని సినిమా టాకీసు చౌరస్తా వద్ద టాపాసులు కాల్చి పెద్దఎత్తున నినాదాలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం పంటనష్టపోయిన కొన్నిరోజుల్లోనే నష్టపరిహారం కింద ఎకరాకు రూ.10వేలను రైతులకు అందించడం జరిగిందన్నారు. ఈ మేరకు సీఎం రేవంత్‌రెడ్డి, ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు అందె దయాకర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, భూమయ్య, లక్ష్మీనర్సింలు, మహిపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా కాంగ్రెస్ ప్రచారం

తాడ్వాయి,మే 10: మండలంలోని గ్రామాలలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జోరుగా ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని కోరారు. జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో, దేశంలో అభివృద్ధి జరగాలంటే కాంగ్రెస్‌పార్టీని అధరించాలనికోరారు. సీఎం రేవంత్‌రెడ్డి అనతికాలంలోనే రాష్ట్రంలో అభివృద్ధి పనులుచేసి చూపిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకట్‌రెడ్డి, రాజు, వెంకట్‌రాంరెడ్డి, శ్యాంరావు, పులిబాబు పాల్గొన్నారు.

దోమకొండ: జహీరాబాద్ ఎంపీ అభ్యర్థి సురేష్ షెట్కార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని శుక్రవారం దోమకొండలో జడ్పీటీసీ తీగల తిర్మల్ గౌడ్, మండలాధ్యక్షుడు అనంత్‌రెడ్డి, పట్టణాధ్యక్షుడు మధు ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బస్టాండ్ నుంచి మొదలుకుని పనుగట్ల, మసీదు రోడ్డు, బీబీపేట రోడ్డులో ప్రచారం చేశారు. చేతిగుర్తుకు ఓటువేసి షెట్కార్‌ను గెలిపించాలన్నారు.

'ఇండియా కుటమి ఆధ్వర్యంలో 300 సీట్లు గెలువబోతున్నాం'

కామారెడ్డిటౌన్, మే 10: ఇండియా కుటమి ఆధ్వర్యంలో 300 సీట్లు గెలువబోతున్నామని కాంగ్రెస్ రాష్ట్ర ఎస్టీ సెల్ చైర్మన్, గిరిజన కార్పొరేషన్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. కేంద్రప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపైన, నిరుద్యోగసమస్యలపై, రైతుల సమస్యపై బీజేపీ ప్రభుత్వం మొండి వైఖరిని ఏ విధంగా అయితే వ్యక్త పరుస్తుందో ప్రజలు గమనించాలని అన్నారు. బీజేపీ ప్రభుత్వం మరోమారు వస్తే ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లు పూర్తిగా తీసేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ జిల్లా అధ్యక్షుడు రాణాప్రతాప్ రాథోడ్, లాంబాడి హక్కుల పోరాట సమితి నాయకుడు గణేష్‌నాయక్, మాచారెడ్డి మండల సింగిల్‌విండో చైర్మన్ ఫుల్‌చంద్ నాయక్, నరేష్‌రాథోడ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కుల రహిత సమాజాన్ని కోరిన వ్యక్తి బసవేశ్వరుడు

బిచ్కుంద, మే 10: 12వ శతాబ్దంలోనే కులరహిత సమాజాన్ని కోరుకున్న వ్యక్తి విశ్వగురు మహాత్మా బసవేశ్వరుడని జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతారావు అన్నారు. శుక్రవారం మండలంలోని ఖత్‌గావ్, పెద దేవాడ, కందర్‌పల్లితో పాటు పలు గ్రామాల్లో మహాత్మా బస వేశ్వరుని 891వ శతజయంతి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని రాజుల్ల చౌరస్తా వద్ద పట్టణ శీరశైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో బసవేశ్వర జయంతి వేడుకలలో బిచ్కుంద పీఠాధిపతి సోమలింగ శివాచార్యులు, జుక్కల్ తోట లక్ష్మీకాంతారావు, మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే, బీజేపీ జిల్లా అధ్యక్షురాలు అరుణతార, బసవేశ్వర చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ధర్మపరిరక్షణలో ప్రజలందరూ ఐక్యతగా ఉంటూ ముందుకు సాగేలా బోదించి ధానధర్మాలు చేసే అభ్యున్నయవాది బసవేశ్వరుడని ప్రతి ఒక్కరూ ఆయన ఆశయాలు అలవాట్లను అలవర్చుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీరశైవ లింగాయత్ రాష్ట్ర కార్యవర్గసభ్యులు మల్లికార్జున్ అప్ప శెట్కార్, ఎంపీపీ అశోక్‌పటేల్, మండల ప్రజాప్రతినిధులు వెంకటరావుదేశాయ్, నాల్చర్‌రాజు, బాలు, అసద్‌అలీ పాల్గొన్నారు.

తాడ్వాయి: మండలంలోని నందివాడ, చిట్యాల గ్రామాలలో శుక్రవారం బసవజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం గ్రామాలలో అన్నదానం నిర్వహించి భక్తులు బసవేశ్వరుడిని దర్శించుకుని పూజలు చేశారు.


బసవేశ్వరుని చిత్రపటం వద్ద పూలమాలవేసి నివాళ్లు అర్పిస్తున్న ఎమ్మెల్యే

బీర్కూర్: మండల కేంద్రంలో శుక్రవారం మహాత్మాబసవేశ్వర జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తోట హనుమాన్ ఆలయ సన్నిధిలో బసవేశ్వర స్వామి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. వీర శైవ లింగాయత్ సమాజ సభ్యులు బసవేశ్వరుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా బసవేశ్వరుడు సమ సమాజ స్థాపన కోసం పోరాటం చేశాడని, ఆయన అన్ని వర్గాలను అనిన మతాలను సమానంగా చూశారన్నారు. ఈ కార్యక్రమంలో వీర శైవ లింగాయత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జొన్నలను కొనుగోలు చేయాలి

పిట్లం, మే 10: జొన్నల కొనుగోలు కేంద్రాల్లో జొన్నలను కొనుగోలు చేయాలని రైతులు పిట్లంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద రైతులు నిరసన వ్యక్తం చేశారు. రైతులు మాట్లాడుతూ ప్రభుత్వం జొన్నల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షణ కరువై ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారని రైతులు ఆరోపించారు. అకాల వర్షాలతో ఇబ్బందులకు గురవుతున్నామన్నారు. వారం రోజులు తూకం వేయడం లేదని ఆరోపించారు. ఇప్పటికైన అధికారులు జొన్నలను కొనుగోలు చేయాలని కోరారు.

సొంత గూటికి చేరిన మాజీ జడ్పీ చైర్మన్

నిజాంసాగర్, మే 10: కాంగ్రెస్ పార్టీ నుంచి సొంత గూటికి తాజా మాజీ సర్పంచ్ సంగమేశ్వర్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మాజీ జడ్పీ చైర్మన్ దఫెదార్ రాజు శుక్రవారం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండలాధ్యక్షుడు సత్యనారాయణ, గంగారెడ్డి, అఫ్జల్, రాములు, బలరాం, జీవన్, ఉప సర్పంచ్ కాశీరాం, మొగులయ్య, రాములు, పోచయ్య, నర్సింలు, శ్రీనివాస్, నగేష్, రమేష్, ప్రవీణ్, సతీష్, రమేష్ తదితరులున్నారు.

రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలి

కామారెడ్డి టౌన్, మే 10: రైతులకు తగిన సౌకర్యాలు కల్పించాలని సిటిజన్స్ అసోసియేషన్ అధ్యయన వేదిక సభ్యులు అదనపు కలెక్టర్ చంద్రమోహన్‌కు వినతి పత్రం అందించారు. కామారెడ్డి పరిసర ప్రాంతాల్లో ఈ మధ్య యాసంగి పంటల ద్వారా పండిన వరి ధాన్యం అకాలవర్షాల, వడగండ్ల భారిన పడి, దిగుబడి అంతంత మాత్రమైన అనేక వ్యయప్రయాసల కోర్చి రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తున్నారని తెలిపారు. రైతులకు ఇబ్బందులు లేకుండా ఇప్పటికైన తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

సినిమా గైడ్ కామారెడ్డి



కామారెడ్డి

దర్శన్	- కింగ్‌డమ్ ఆఫ్‌ది ఆప్స్
శాంతి	- టిల్లు స్క్వేర్
ప్రియా 70	- క్రిష్ణమ్మ
ప్రియా 35	- ప్రతినిధి-2

బాన్సువాడ

మహేశ్వరి	- బాక్
వెంకటేశ్వర	- కృష్ణమ్మ

చికెన్ ధరలు



రకం	:	లైవ్	విత్‌స్కిన్	స్కిన్‌లెస్
సుగుణ (కిలో)	:	100	160	180
వెన్‌కాబ్(కిలో)	:	100	180	210

